అయ్యా.. నడవలేకున్నాం.. మా పిఎఫ్ డబ్బులు ఇప్పించండి..!

భీమసింగి సుగర్స్‌లోని కొందరి కార్మికుల ఆవేదన

పిఎఫ్ అధికారుల మెలికతో ఏళ్ళుతరబడి అందని నగదు

విశాలాంధ్ర-జామి: అయ్యా..! నడవలేకపోతున్నాం. కాళ్లు చచ్చుబడి పోతున్నాయి. ఈసమయంలో మందులకు డబ్బులు అవసరం. మేం దాచుకున్న డబ్బులు ఇప్పిస్తే పుణ్యముంటుంది.. ఇది చరిత్ర కలిగిన భీమసింగి సహకార చక్కెర కర్మాగారంలో ఎంతో కాలం పనిచేసి పదవీవిరమణ చేసిన కార్మికుడు మిడతాన సింహాచలం ఆవేదన.. ఇది ఆయన ఒక్కడి ఆవేదన మాత్రమే కాదు. ఇదే రీతిలో పిఎఫ్ నగదుకు కోసం దాదాపు 10నుంచి 15మంది ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. కారణం. వీరి జనన ధృవపత్రాలలో తప్పుగా నమోదు కావడమేఅని తెలిసింది.. వివరాల్లోకి వెళితే..

భీమసింగి శ్రీవిజయరామ సహకార చక్కెర కర్మాగారంలో వివిద విభాగాలలో పనిచేసిన పలువురు కార్మికులు, ఉద్యోగులు తాము పనిచేసే కాలంలో పిఎఫ్ నగదును ఎప్పటికప్పుడు చెల్లించారు. కష్టకాలంలో ఎంతో ఉపయోగ పడుతుందని అనుకున్నారు. కానీ కర్మాగారంనుంచి బైటకు వచ్చిన అనంతరం పిఎఫ్‌కోసం ధరకాస్తు చేస్తే అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. అన్ని

రికార్డులను కర్మాగారంనుంచి పిఎఫ్ కార్యాలయానికి పంపించినా జనన ధృవపత్రం కావాలని కోరుతున్నారు. కర్మాగార రికార్డులో 1963లో పుట్టిన తేదీ నమోదు కావడంతో ఈతేదీనాటికి ధృవపత్రం ఇచ్చేందుకు తగిన ఆదారాలు లేవని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. దీంతో పిఎఫ్ అధికారులు ధృవపత్రం లేకపోతే పిఎఫ్ ఇచ్చేది లేదని చెబుతున్నారు. దీంతో ఏం చేయాలో ఈవృద్దులు తలలు పట్టుకుంటున్నారు. ఒకవైపు నడవలేక ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ఏ క్షణాన మరణిస్తామోనే విదంగా అనారోగ్యం పెరగడంతో ఆందోళన చెందుతున్నారు. కష్టపడి దాచుకున్న నగదు చేతికి రాకపోవడం వారిని మానసికంగా మరింతకృంగదీస్తోంది. ఈవిషయంలో అధికారులు, ప్రజల ప్రతినిధులు తగిన విదంగా స్పందించి మాపిఎఫ్ నగదు వచ్చేలా చూడాలని ఈఅభాగ్యులు కోరుతున్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసమే పొత్తు

టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్ర ప్రయోజనాల కోసమే తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపీ పొత్తు పెట్టుకున్నాయని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న అరాచక, విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు నిర్మాణంతో, రాష్ట్ర అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం సహకారం అవసరమని గుర్తించి తెలుగుదేశం పార్టీ పొత్తు కుదుర్చుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పొత్తును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మూడు పార్టీలు పొత్తు నేపద్యంలో వైసిపి ప్రభుత్వానికి వణుకు మొదలైందిని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఎన్ని అరాచకాలు సృష్టించిన కూటమి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

నేడు నియోజకవర్గస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశం

మండల పార్టీ అధ్యక్షుడు జగ్గుబాబు

విశాలాంధ్ర-వేపాడ: సోమవారం ఉదయం 10గంటలకు నియోజకవర్గ స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నియోజకవర్గ కేంద్రమైన శృంగవరపు కోటలో గల శిరికి రిసార్ట్స్ వేదికగా నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరు జగ్గిబాబు తెలిపారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నియోజకవర్గస్థాయి సమావేశానికి విశాఖ పార్లమెంటు ఎంపీ అభ్యర్ధి బొత్స ఝాన్సీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొంటారని, కావున మండలంలో ఉన్న ముఖ్య నాయకులు వివిధ హోదాలలో వున్న చైర్మన్ లు,ఎంపీపీలు జడ్పీటీసీ, మండల మహిళా అధ్యక్షులు,జేసీస్ మండల ఇంచార్జిలు, వైస్ ఎంపీపీలు, వివిద కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు,సచివాలయ కన్వీనర్లు,పాల్గొనాలని అలాగే ప్రతి గ్రామంలో ఉండే ప్రజాప్రతినిధులు అందరు ఆయా సచివాలయం నుంచి 10మంది మహిళ కార్యకర్తలని తప్పనిసరిగా తీసుకుని రావలసిందిగా కోరారు.

రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శంబంగి, సీఎం జగన్‌ని గెలుపునకు కృషిచేయాలి

మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు

విశాలాంధ్ర-బొబ్బిలి: రానున్న 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించడానికి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు అధిక మెజార్టీతో గెలిపిం చడానికి ప్రజలంతా అండగా నిలబడాలని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణం గొల్లపల్లి లో పర్యటించి బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరు గుతుందని అలాగే ఆ కమిటీ ద్వారా ప్రజల్లోకి నేరుగా ప్రతి ఇంటికి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారథులు తోపాటు బూత్ కమిటీ సభ్యు లు కూడా ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేసుకోవాలని ఎమ్మెల్యేగా శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ని ఎమ్మెల్యేగా గెలిపించే దిశగా ముందడుగు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు పాల్గొన్నారు.

వైయస్సార్ ఇళ్ల పట్టాలు పంపిణీ

పిఏసిఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలం

విశాలాంధ్ర-డెంకాడ: వైకాపా అధికారం చేపట్టి ఏడాదిలోనే మొదటి దఫా వైయస్సార్ ఇళ్ల స్థలాలు కేటాయించి లబ్ధిదారుల పేరిట వైయస్సార్ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేసి పంపిణీ చేయడం జరిగిందని రొంగలి కనక సింహాచలం అన్నారు. ఆదివారం డెంకాడ పంచాయతీ సర్పంచి పతివాడ గౌరీ ఉప సర్పంచ్ పి ఆదినారాయణ సభ్యులు తో కలిసి వీఆర్వో శ్రీను అధ్యక్షతన లబ్ధిదారులకు సచివాలయం కార్యాలయంలో వైఎస్ఆర్ ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం నివాస గృహాలు లేని లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందని, వాటికి సంబంధించి సుమారు 183 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ తో కూడిన పట్టాలను ఆదివారం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వైకాపా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కూడా బడుగు, బలహీన వర్గాలకు ఇల్లు స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పతివాడ గౌరీ ఉపసర్పంచ్ ఆదినారాయణ , వైకాపా నాయకులు రావుల సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు స్పందన కార్యక్రమం రద్దు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మార్చి 11వ తేదీ సోమవారం జరుగవలసిన స్పందన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. అర్జీదారులు యీ విషయాన్ని గుర్తించాలని కోరారు.

అఖిలభారత అంతర విశ్వవిద్యాలయ క్రీడా పోటీలకు సీతం విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న ఎమ్.సాయి జస్వంత్‌అఖిలభారత అంతర విశ్వవిద్యాలయ పోటీలకు పదివేల మీటర్ల పరుగు విభాగంలో అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి తెలియజేశారు. ఈ పోటీలు ఈనెల 9 మరియు 10వ తేదీల్లో మహారాష్ట్రలోని నాందేడ్ లో ఎస్. ఆర్. టి.యం విశ్వవిద్యాలయంలోజరుగుతాయి. ఈ క్రీడా పోటీలలో ఐదు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు సుమారు 800 మంది పాల్గొంటారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు విద్యార్థిని అభినందిస్తూ ఇలాగే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుతూ విద్యార్థికి నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందనసభలో సాయి జశ్వంత్ మాట్లాడుతూ కళాశాల కల్పించిన మౌళిక సదుపాయాలు, ఫిజికల్ డైరెక్టర్ జె.మహేశ్వర రావు అందించిన శిక్షణ ఈ విజయానికి కారణం అని తెలియజేశారు.ఈ అభినందన సభలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జి.వేణుమాధవరావు, సి. ఎస్. ఓ కోరాడ సత్యనారాయణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు నాంది పలికింది టీడీపీయే

50వ డివిజన్లో అదితి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: శంఖారావం-బాబు సూపర్ సిక్స్ కార్యక్రమం ఆదివారం విజయనగరం పట్టణం 50వ డివిజన్ లో వైఎస్సార్ నగర్ కోలనీ లో నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పడాలన్నారు. సంక్షేమ పాలనకు నాంది పలింకింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తే, నారా చంద్రబాబు నాయుడు మహిళా అభ్యున్నతికి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు ఆత్మవిశ్వాసాన్ని నింపారన్నారు, దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసి నేడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు గారిదే అని కొనియాడారు.ఇలా అన్ని రంగాలలో తెలుగుదేశం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా నడిపించేవారని, అటువంటి విజనరీ లీడర్ మన రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. అలాంటి నాయకుడిని ప్రజలు

కోరుకుంటున్నరన్నారు. కలలకు రెక్కలు పథకం ద్వారా మహిళలు వారి కలలను నెరవేర్చుకునేలా నూతన పథకాన్ని కూడా రూపొందించారని, మహిళాభ్యున్నతికి కృషి చేసే నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ప్రస్తుత వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని, ఎక్కడ చూసిన విధ్వంసం, అరాచకాలు, రౌడీయిజం రాజ్యమేలుతున్నాయని, మహిళలపై దాడులు పెరిగి రక్షణ కూడా లేదన్నారు. అందుకోసం తెలుగుదేశం జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటకు ప్రజలు సహకరించి రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి నన్ను గెలిపించి తద్వారా నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన స్థలాన్ని పోరాడి సాధించిన రజక సంఘం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పుణ్యగిరి గెడ్డలో కులవృత్తిని చేస్తూ జీవనం సాగిస్తున్న రజకులకు చెందిన స్థలంలో నంద నుయ్యిలను ఆక్రమణ దారుల నుంచి పోరాడి తిరిగి సాధించుకున్నామని రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు రేగలబంద చిట్టిబాబు, యు.సూరిబాబులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణములోని శివాలయం వెనుకన గల పుణ్యగిరి గెడ్డలో తాత తండ్రుల నుంచి కులవృత్తిని చేస్తూ జీవనం సాగిస్తున్న రజకులకు చెందిన స్థలాన్ని కొంతమంది స్థానికులు ఆక్రమించి నంద నుయ్యిలను పూడ్చివేసి బట్టలు ఉతుకుతున్న స్థలంలో ఫెన్సింగ్ వేసి రజకుల కులవృత్తికి ఆటంకంపరిచారని, తాత తండ్రుల నుంచి రజక వృత్తిని చేస్తూ జీవనోపాధి పొందుతున్న రజకుల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించారని తెలిపారు. అయితే సుమారు రెండు సంవత్సరాల పాటు రజకులు పోరాటం చేశారని, జిల్లా అధికారులతో పాటు స్థానిక నాయకులకు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో తమకు జీవనోపాధి కల్పించే స్థలాన్ని తిరిగి అప్పగించాలంటూ రజకులు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. సమస్య వాస్తవమని గ్రహించిన అధికారులు ఎట్టకేలకు రజకులకు చెందిన స్థలాన్ని స్వాధీనం చేసుకుని తిరిగి అప్పగించడంతో రజకులు ఆనందోత్సవం వ్యక్తం చేశారు. అదేవిధంగా వారు బట్టలు ఉతుక్కునే నంద నుయ్యి తిరిగి నిర్మించి ఇవ్వడంతో రజక సంఘం తరపున అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు జె. బంగారయ్య, సంఘం పెద్దలు గంధవరపు సన్యాసిరావు, బి.చిన్న, పైడి నాగరాజు, గంధవరపు అప్పలకొండ, మండల రజకులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 84/2023
Between:
వెంపటాపు లక్ష్మి ...వాది
And:
తూర్పాటి సంతోష్ ...ప్రతివాది
ప్రతివాది : తూర్పాటి సంతోష్, తండ్రి గౌరినాయుడు, వయస్సు 38, సీతంపేట గ్రామం, యస్.కోట మండలం, విజయనగరం జిల్లా.
పై నెంబరు దావాలో ప్రతివాదికి పలుమార్లు కోర్టు సమన్లు జారీ చేసినప్పటికీ, అందు కోనందున, అతనికి ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల తే **19-03-2024** దిన ఉదయం **10:30** నిలకు సదరు పై కోర్టులో వ్యక్తిగతంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవచ్చును, లేని యెడలా పరోక్షములో తీర్పు యిచ్చెదరని యిందు మూలంగా తెలియ చేయడమైనది.
శృంగవరపుకోట,
తే 10-03-2024ది
వారాది ఈశ్వరరావు,
న్యాయవాది, శృంగవరపుకోట,
విజయనగరం జిల్లా.

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో దత్తత అవగాహన సదస్సులు

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ప్రిజం- 10 దత్తత అధికారుల అవగాహన సదస్సులను ఆదివారంనాడు జిల్లాలోని అన్ని మండలాల్లో విస్తృతంగా జరిగాయి. వివిధ మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, వైద్యులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అవగాహన సదస్సులో ఆరోగ్యశాఖసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మండల అధికారులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాధరావు సీతంపేట, పాలకొండలలో పాల్గొనగా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె రామచంద్ర రావు సాలూరు, పాచిపెంటలలో, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యం నాయుడు పార్వతీపురంలో, ప్రోగ్రాం అధికారి డా. మంతిని వినోద్ కుమార్ కురుపాంలో, సీతానగరం, బలిజిపేట మండలాల్లో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జగన్మోహన్ పాల్గొన్నారు. ఆరోగ్యకర సమాజస్థాపన ధ్యేయంగా జిల్లాలో ప్రిజమ్-10 ను కలెక్టర్ నిషాంత్ కుమార్ అమలు చేయడం జరుగుతుందన్నారు. పదిసంవత్సరాల లోపు వయస్సు పిల్లల్లో మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి ఉందన్నారు. ప్రతీ తల్లీ ప్రతీ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని, ఏ ఒక్క తల్లి బిడ్డ రక్తహీనత వలన జిల్లాలో మాతృ, శిశు మరణాలు సంభవించ కూడదని పేర్కొన్నారు. అవగాహన సదస్సులో ప్రిజం-10 లో భాగంగా గర్భిణిలకు, బాలింతలకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలాలని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే రేషన్ లబ్దిదారులు మాత్రమే తినాలని అన్నారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి తక్షణం నమోద చెయ్యాలనీ, రక్త హీనత గల బాలింతలు, చిన్నారులు, తక్కువ బరువు గల చిన్నారులు, వయస్సుకు తగ్గ ఎత్తు లేని చిన్నారులను గుర్తిం చాలని అధికారులు ఆదేశించారు. రక్తహీనత గల వారికి సమయానుసారంగా హీమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని సూచించారు. మండలంలో రక్త హీనత గల వాటిని గుర్తించి వారి పర్యవేక్షణకు విధిగా దత్తత అధికారిని నియమించాలని పేర్కొన్నారు. దత్తత అధికారుల నెలలో కనీసం మూడు సార్లు సందర్శించాలని, హీమోగ్లోబిన్ స్థాయి పరిశీలనతో పాటు వారికి అందిస్తున్న పౌష్ఠిక ఆహారం, మందులు లబ్ధిదారులు మాత్రమే తీసుకుంటున్నారా ? లేదా కుటుంబ సభ్యులు కూడా భాగస్వామ్యం అవుతున్నారా పరిశీలించాలని అన్నారు. పరిశీలించిన అంశాలను డైరీలో నమోదుచేయాలని, మరోసారి సందర్శన సమయంలో వ్యత్యాసాలను గమనించాలని చెప్పారు. ఈసమావేశాల్లో ఆయా మండల వైద్యాధికారులు, మండల స్థాయిఅధికారులు, సచివాలయాలసిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదోతరగతిలో శతశాతంపలితాలు సాధించాలి: ఎంఈఓ-1 : సూరిదేముడు

విశాలాంధ్ర-సీతానగరం: పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు శతశాతం పలితాలుసాధించలని మండల విద్యాశాఖాధికారి జి సూరిదేముడు తెలిపారు. సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన పదోతరగతి స్టడీ హవర్స్ ను పరిశీలించి ఉపాధ్యాయ సిబ్బంది ప్రణాళిక బద్ధంగా చదివించి ఈయేడాది మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు.జిల్లా, మండల అధికారుల అదేశాలు మేరకు వారిచ్చిన సూచనలు, కొత్త కొత్త విధానాలతో విద్యాబోధన చేయటం ద్వారా శతశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు హెచ్ఎం ఇల్లా ప్రసన్నలక్ష్మి తెలిపారు. పరీక్షలకు సంబందించి విద్యార్థులకు ఉండే భయాన్ని పోగొట్టడానికి ఎప్పటికప్పుడు పరీక్షలు పెట్టడం ,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించామన్నారు. వెనుక బడిన విద్యార్థులపై కూడా ప్రత్యేకదృష్టి పెట్టి వారిలో కూడా మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈవిద్యాసంవత్సరములో తమ పాఠశాలనుంచి పదవతరగతి పరీక్షలకు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం నుండి కలిపి 75మంది హాజరు కానున్నారని ఆమె చెప్పారు. ఉపాధ్యాయ సిబ్బంది అంతా కలిసికట్టుగా ఉండి వారి సహకారంతో మంచిఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 18నుండి జరగబోవు పరీక్షలకు సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ అదేశాలు మేరకు హల్ టిక్కెట్లను కూడా డౌన్ లోడ్ చేసి విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు స్థానిక ఉన్నత పాఠశాలలోను, జోగమ్మపేట ప్రతిభాకళాశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తారని చెప్పారు.

గిరిజన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను ఓడించండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర బంద్ సందర్భంగా ఆదివారం ఆర్టీసీ కూడలి వద్ద రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్బంగా గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.రామస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివాసీల కోసం ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని జీవో నెంబరు మూడు పై చట్టబద్ధత కల్పించి ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆదివాసి ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, నాన్ షెడ్యూలు 1500 ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ చేర్చాలని, ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ ఇవ్వాలని, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ కై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డినెన్స్ జారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ లక్ష్మణ్ రావు హెచ్ బలరాం శంకర్రావు జగ్గన్న, మోహన్ రావు అలాగే సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిఐటియు నాయకులు జి. వెంకటరమణ, బి.సూరిబాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్ జిల్లా కార్యదర్శి కె.రాజు పలువురు సంపూర్ణ మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతం ఉద్యోగాలు 100 శాతం ఏజెన్సీ వాళ్లకి ఇవ్వండి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: ఏజెన్సీ ప్రాంతం ఉద్యోగాలు 100 శాతం ఏజెన్సీ వాళ్లకి ఇవ్వండి. జీవో నెంబర్ 3 చట్టబద్ధతకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీ చేయాలి. ఆదివాసి గిరిజన సంఘం ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ రాష్ట్ర మన్యం బంద్ ఆదివారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్వహించారు.

ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్లు

ఆదివాసి స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. దగ డిఎస్సి వద్దు ఆదివాసి స్పెషల్ డిఎస్సీ కావాలి. ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ కి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డినెన్స్ జారీ చేయాలి. జీవో నెంబర్ 3 రిజర్వేషన్ చట్టబద్ధతకు ఆమోదించిన నూతన రిజర్వేషన్ ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలి. ఆదివాసీ ప్రాంతాలలో ఆదివాసులకే 100% ఉద్యోగాలు ఇవ్వాలి. ఆదివాసీ మాతృభాష విద్యా వాలంటీర్లు రెన్యువల్ చేయాలి. నాన్ షెడ్యూల్ 1500 ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్ లో చేర్చాలి. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం నాయకులు మందంగి రమణ, కోలక అవినాష్, గౌరీశంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

4వ విడత 4.415 మంది మహిళల ఖాతాల్లో వైయస్ఆర్ చేయుతా

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలం కేంద్రంలో జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ గ్రౌండ్ లో జరిగిన వైయస్ఆర్ చేయుతా 4వ విడత 4.415 మంది మహిళ సభ్యులు ఖాతాల్లో 8.27.81.250. నగదు డ్వాక్రా అక్క చెల్లెలు ఖాతాలో వేశారు. ఈ 4వ విడత చేయూత అంబరా నంటిన సంబరాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతుల భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు పీడిక రాజన్న దొర, జడ్పీటీసీ సభ్యులు మావుడి శ్రీనివాసు నాయుడు మక్కువ మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు చెప్పిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గత నాలుగున్నర సంవత్సరంలో ఎక్కడ కనిపించిన ప్రతిపక్షాలు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అన్ని పార్టీలు ఏకమై సీఎం జగన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై విషప్రచారాలకు దిగుతారని అవేవీ మీరు నమ్మొద్దని మీ కుటుంబంలో మీకు మంచి జరిగితే మా అందరికీ సీఎం జగన్ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ మంత్రి పీడిక రాజన్న దొర మక్కువ జడ్పిటిసి మామిడి శ్రీనివాసరావు మక్కువ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మావుడి రంగునాయుడు ఎంపీపీ మర్రిపారమ్మ ఎంపీడీవో దేవకుమార్ తాసిల్దార్ ఏపీవో సన్నీబాబు ఎంఈఓ లు వైఎస్సార్సీపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నతాధికారులు వివిధ హెూదాల్లోఉన్నప్రజాప్రతినిధుల పాల్గొన్నారు

సమష్టి కృషితోనే మాతృశిశుమరణాలు, రక్తహీనత నివారణ సాధ్యం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జగన్నాథరావు

విశాలాంధ్ర-పార్వతీపురం: సమష్టి కృషితోనే జిల్లాలో మాతృశిశుమరణాలు, రక్త హీనత (ఎనీమియా)నివారణ చేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ అదేశాలు మేరకు ప్రిజమ్-10 నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిశు మరణాలు రేటు, రక్తహీనత నివారణ లక్ష్యంగా ప్రిజమ్10 ప్రాజెక్ట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ప్రవేశ పెట్టిన ప్రిజమ్10 ప్రాజెక్ట్ కార్యచరణ పలు శాఖల సమన్వయంతో, సమష్టి కృషితో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి సచివాలయాల పరిధిలో రక్తహీనత ఉన్న గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికల వివరాలు, పౌష్ఠికాహార లోపం గల పిల్లల వివరాలు ఇవ్వడం జరిగిందని వీరిని నిత్యం పర్యవేక్షణ చేయడానికి వైద్య, సచివాలయ, స్వయం సహాయక సంఘాలు,శిశు సంక్షేమ శాఖ,వెలుగు,మహిళా సమాఖ్య శాఖల నుండి నియమించిన దత్తత అధికారులు ఉంటారన్నారు. వీరు వారికి నిర్దేశించిన గర్భిణీ, బాలింతలు, శిశు ఆరోగ్యం ఏమేరకు వృద్ధి చెందుతుంది, వారికివ్వబడిన మందుల వినియోగం పరిశీలిస్తూ వివరాలు నమోదు చేస్తారన్నారు.ప్రజల్లో వీటి ప్రాముఖ్యతను వివరిస్తూ,అవగాహన కల్పించి అందరి సమిష్టి కృషితో మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో అందరూ సామాజిక బాధ్యతగా గుర్తించి రక్తహీనత నివారణకు కృషి చేయాలని కోరారు.

అరకు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిత్వాన్ని తెలుగుదేశం పార్టీకి కేటాయించాలి: ఏజేసీ

విశాలాంధ్ర-బెలగాం: అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వాన్ని తెలుగుదేశం పార్టీకి కేటాయించాలని (ఎజెఎసి) ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అన్నారు. ఈమేరకు ఎజెఎసి నాయకులు మాట్లాడుతూ పొత్తులో భాగంగా అరుకు పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి కేటాయించినట్లు వార్తల్లో చూస్తున్నామని, ఈ స్థానాన్ని బిజెపికి కేటాయిస్తూ మాజీ ఎంపి కొత్తపల్లి గీతకు కేటాయిస్తున్నట్లు తెలుస్తుందని, ఇదే జరిగితే కూటమి ఒక ఎంపి సీటు కోల్పోయినట్లేనన్నారు. ఎందుచేత అనగా అరుకు పార్లమెంట్ పరిధిలో గల 7 నియోజక వర్గాలలో ఏ ఒక్క గిరిజనుడు బిజెపికి ఓటు వేసే పరిస్థితి లేదని, ఎందుకంటే "మణిపూర్" సంఘటన ప్రతి గిరిజనుడి హృదయాలను కలచివేసిందని, దీని వలన బిజెపి ప్రభుత్వంపై మంచి కసితో వున్నారన్నారు. అదీకాక కొత్తపల్లి గీతకు సీటు యిస్తున్నట్లు భోగట్టా అదే జరిగితే మరీ క్రోధంతో గిరిజనులు రగిలి పోతారని, ఎందుకంటే కొత్తపల్లి గీత నిజమైన గిరిజనురాలు కాదని, కోర్టు కేసు కూడా వుందని, ఆమె ఎస్సీ మాల కులానికి చెందిన వ్యక్తని, ఆమెకు కోర్టు 5 సం.లు జైలు శిక్ష కూడా

విధించివుందని, ఆమె ప్రస్తుతం బెయిల్ మీద వుందన్నారు. కాబట్టి ఈమె ప్రభావం 7 నియోజకవర్గాల ఎమ్మెల్యేలపై పడుతుందని, కావున అరుకు పార్లమెంట్ ఎంపి సీటు తెలుగుదేశం పార్టీ అసలైన గిరిజనులకే కేటాయిస్తూ "బి" ఫారం యివ్వవలసినదిగా కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎజెఎసి నాయకులు బిడ్డిక రామారావు, దుక్క సీతారాం, పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, కె. ఉదయ్ కుమార్, కె. గౌరమ్మ, జి. క్రిష్ణ, ఎ. వెంకటరమణ పాల్గొన్నారు.

పదిలో శతశాతం పలితాలు సాధించాలి

ఎంఈఓ-2 వెంకటరమణ

విశాలాంధ్ర-సీతానగరం: పదవతరగతి విద్యార్థులు శతశాతం పలితాలు సాధించాలని, అందరూ మంచిగ్రేడ్లు సాధించి పాఠశాలకు మంచిపేరును తేవాలనిమండల విద్యాశాఖాధికారి మువ్వల వెంకటరమణ పిలుపునిచ్చారు. ఆదివారం మరిపివలస ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్టడీ హవర్స్ ను హెచ్ ఎం వాలేటి తవిటి నాయుడుతో కలిసి పరిశీలించారు. పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా చదవాలని, భయాన్ని పోగొట్టుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఈవిద్యాసంవత్సరములో తమ పాఠశాలనుంచి పదవతరగతి పరీక్షలకు 17మంది విద్యార్థులు హాజరు కానున్నారని హెచ్ ఎం తవిటి నాయుడు చెప్పారు. అందరూ ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 18నుండి జరగబోవు పరీక్షలకు హల్ టిక్కెట్లు కూడా డౌన్ లోడ్ చేసి విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. 10మంది విద్యార్థులు సీతనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని,7గురు జోగమ్మపేట ప్రతిభ కళాశాలలో పరీక్షలు రాయడం జరుగుతుంద న్నారు. ఇదిలా ఉండగా ఈపాఠశాల పరిదిలో ఉన్న మరిపివలస ఎస్సీ బాలికల వసతిగృహంలో ఆరుగురు విద్యార్థినీలు పదోతరగతి పరీక్షలకు హాజరు కానున్నారని వసతిగృహ సంక్షేమ అధికారిణి జి వి ఎస్ గౌరీశ్వరి తెలిపారు. వసతిగృహ బాలికలు మంచిఫలితాలు సాధిస్తారని ఆమె చెప్పారు. వారంతా కష్టపడి చదువుతున్నట్లు తెలిపారు. జిల్లా అధికారుల అదేశాలు మేరకు వారిని ప్రణాళిక బద్ధంగా చదివించినట్లు తెలిపారు.

గిరిజన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను ఓడించండి

విశాలాంధ్ర-బెలగాం: ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర బంద్ పిలుపు సందర్భంగా ఆదివారం పార్వతీపురం స్థానిక బెలగాం సుందరయ్య భవనం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె. రామస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివాసీల కోసం ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని జీవో నెంబరు మూడు పై చట్టబద్ధత కల్పించి ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆదివాసి ప్రాంతాల్లో 100% ఉద్యోగాలు ఇవ్వాలని, నాన్ షెడ్యూలు 1500 ఆదివాసి గ్రామాలను షెడ్యూల్డ్ లో చేర్చాలని, ఆదివాసీలకు ప్రత్యేక డీఎస్సీ ఇవ్వాలని, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ కై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డినెన్స్ జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్. లక్ష్మణరావు, హెచ్. బలరాం, శంకర్రావు, జగ్గన్న, మోహనరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ, బి. సూరిబాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె. రాజు పలువురు మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు.

నూతన రోడ్డు నిర్మాణానికి మంత్రి, ఎంపీ శంకుస్థాపన

విశాలాంధ్ర-చీపురుపల్లి: కర్లాం-నిమ్మలవలస వరకు గొల్లల ములగాం-కోనూరు వరకు నూతనంగా మంజూరైన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ (సత్తిబాబు) విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) లిఈ రోజు చీపురుపల్లి నియోజకవర్గం, చీపురుపల్లి మండలం కర్లాం-నిమ్మలవలస వరకు 2 కోట్ల 25 లక్షల వ్యయంతోను గొల్లల ములగాం-కోనూరు వరకు 7 కోట్ల వ్యయంతో నూతనంగా మంజూరు అయిన రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ (సత్తిబాబు) విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) చీపురుపల్లి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పదిలో శతశాతం పలితాల సాధనకు కృషి

హెచ్ఎం మీసాల

విశాలాంధ్ర-సీతానగరం: పదోతరగతి పరీక్షలలో విద్యార్థులు శతశాతం పలితాలు సాధించడానికి ఉపాధ్యాయ సిబ్బంది ప్రణాళిక బద్ధంగా ఈయేడాది తగు చర్యలు తీసుకోవడం జరిగిందని బూర్జ ఉన్నత పాఠశాల హెచ్ఎం మీసాల సన్యాసిరావు తెలిపారు.ఆదివారం పాఠశాలలో స్టడీ హవర్స్ ను నిర్వహించారు. జిల్లా అధికారుల అదేశాలు మేరకు వారిచ్చిన సూచనలు, కొత్త కొత్త విధానాలతో విద్యాబోధన చేయటం జరిగిందన్నారు. పరీక్షలకు విద్యార్థులకు ఉండే భయాన్ని పోగొట్టి ,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించామన్నారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేకదృష్టి పెట్టి వారిలో కూడా మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈవిద్యాసంవత్సరములో తమ పాఠశాలనుంచి పదవతరగతి పరీక్షలకు ఇంగ్లీష్ మీడియం నుండి 39మంది, తెలుగు మీడియం నుండి 34మంది విద్యార్థులు కలిపి 73మంది హాజరు కానున్నారని ఆయన చెప్పారు.అందరూ ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో మంచిఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 18నుండి జరగబోవు పరీక్షలకు సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ అదేశాలు మేరకు హాల్ టిక్కెట్లను కూడా డౌన్ లోడ్ చేసి విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలోనే పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. ఇదిలాఉండగా ఈపాఠశాల పరిధిలో బిసి బాలుర వసతిగృహంలో 7మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరు కానున్నారని వసతిగృహ సంక్షేమ అధికారి సాంబయ్య తెలిపారు. వసతిగృహ విద్యార్థులు కూడా మంచిఫలితాలు సాధిస్తారని ఆయన

మహిళా సంక్షేమమే దేశ సౌభాగ్యం : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహిళా సాధికార సదస్సు ఆదివారం మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ మరియు ప్రజల సంఘం స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళా సాధికార సదస్సు జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ గౌరవ విజయనగర శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ మహిళా సంక్షేమమే దేశ సౌభాగ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందని,సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యత, ప్రత్యేకంగా వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడమే కాకుండా మహిళల పేరు మీద ఇల్లు,పథకాలు, భూమిపైన హక్కులను కల్పిస్తోందన్నారు.మహిళా భద్రత కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. శ్రామిక మహిళలు, అసంఘటిత రంగం లో పనిచేస్తున్న మహిళల అభ్యున్నతికి, సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలియజేశారు. నేషనల్ క్యాంపెయిన్ ఆన్ దళిత్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ పి చిట్టిబాబు మాట్లాడుతూ శ్రామిక మహిళలైన గృహ కార్మికులకు ఈ ఎస్ ఐ పథకము వర్తింపచేయాలని, కనీస వేతనాలు పునర్నిర్ధరించాలని, పని ప్రదేశాలలో భద్రత కల్పించాలని, ఆర్థిక అభివృద్ధికి వరపతి సౌకర్యం కల్పించి మహిళా సాధికారతకు ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది వీ రత్నకుమారి మాట్లాడుతూ మహిళల కు అనేక చట్టాలు కల్పించబడ్డాయని అయినా అత్యాచారాలు కొనసాగుతూ ఉన్నాయని ప్రతి మహిళ చట్టాలపై ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రజల సంస్థ ప్రతినిధి పి సుదీప మాట్లాడుతూ మహిళ అభివృద్ధి చెందిన రోజే దేశం అభివృద్ధి చెందుతుందని అందుకే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో మహిళ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డొమెస్టిక్ వర్కర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి కోరుకొండ వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సిహెచ్ స్వప్న, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు కే చాందిని, నియోజక పార్వతి దళిత బహుజన శ్రామిక మహిళా కన్వీనర్ పేరు బండి సత్యవతి,రేజేటి సరస్వతి తదితరులు పాల్గొని ప్రసంగించగా వందలాది మంది మహిళలు ఈ సదస్సులో పాల్గొన్నారు. శ్రామిక మహిళల అభ్యున్నతిగా పనిచేస్తున్న వారిని ఈ సందర్భంగా సత్కరించారు.

కనపాక, యూత్ హాస్టల్ లో స్వచ్ఛంద రక్త దాన శిబిరం, మహిళలకు సత్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుర స్కరించుకొని విజయ నగరం జిల్లా ఎయిర్ ఫోర్స్ వెటరన్స్ అసోసియేషన్, ఆశ్రయ బ్లడ్ డోనర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కనపాక, యూత్ హాస్టల్ నందు స్వచ్ఛంద రక్త దాన శిబిరం, మహిళలకు సత్కారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిధి విజయలక్ష్మి, విశిష్ట అతిధి ఆదిలక్ష్మి, నాగమణి రక్త దాతలను అభినందించారు. అనంతరం మహిళలకు సత్కరించారు. కార్యక్రమం లో నిరంతర రక్త దాత బొడ్డేపల్లి రామకృష్ణారావు 181 వ సారి, చైతన్య వర్మ 135 వ సారి,బాలాజీ రావు 55 వ సారి, స్టాట్ సెక్రెటరీ వాకా చిన్నం నాయుడు 17వ సారి, పెద్ది మధు తదితరులు రక్త దానం చేశారు. అసోసియేషన్ సభ్యులు ఎం. సి. రెడ్డి, తాతా జోగా రావు, వై.రమణారావు, ఎం. రామకృష్ణన్, ఎ. రాజు, మద్దిలవెంకట రమణారావు పాల్గొన్నారు.

బహుజన భేరికి తరలి రండి

బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బహుజనులకే రాజ్యాధికారం లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఈనెల 15 న, సాయంత్రం 4 గంటలకు విజయవాడలోని పోలీస్ గ్రౌండ్ లో తలపెట్టిన 'బహుజన భేరి' కి బహుజనులంతా తరలి రావాలని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం జమ్ములోని తమ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో దేశంలో, రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికలకు తమ పార్టీ ప్రచార సన్నద్ధతకు ఈ బహుజన భేరి నాంది అని ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనతో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలు అణగదొక్కబడ్డారని ధ్వజమెత్తారు. ఇంతటి ప్రభుత్వ పాలనలో బహుజనులకు రక్షణ లేదు, అభివృద్ధి లేదు, యువతకు ఉపాధి లేదని దుయ్యబట్టిన ఆయన చివరికి దళితులు సాగుచేసుకుంటున్న భూములను సైతం ఈ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దారుణ పరిస్థితులకు కారణం ఈ రాజ్యంలో బహుజనులకు రాజ్యాధికారం లేకపోవడమేనని బహుజన సమాజ్ పార్టీ భావిస్తోందని అన్నారు. అందుకే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా, బీసీ ని ముఖ్యమంత్రిని చేయాలని బహుజన సమాజ్ పార్టీ ముందు కుసాగుతుందని కృతనిశ్చయంతో ఉందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని స్థానాలోనూ బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయబోతుందన్నారు. సుమారు వంద స్థానాల్లో బీసీలను నిలపాలన్నదే బహుజన సమాజ్ పార్టీ ఏకైక నిర్ణయమని అన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బహుజనులను అందరినీ కూడగట్టి బహుజనులకు రాజ్యాధికారం రావాలని నినాదంతో తమ బహుజన సమాజ్ పార్టీ ముందుకు వెళ్తుందని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ స్థానానికి కూడా బహుజన సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. బెహన్జీ కుమారి మాయావతి ఆదేశానుసారం ఈ రాష్ట్రంలో బీసీ లకు ఎక్కువ స్థానాలు కేటాయించాలన్నదే బిఎస్పీ ఏకైక లక్ష్యం. అందులో భాగంగా బీసీ ల్లోని అణగారిన వర్గాలను కలుపుకొనిపోయి, ఈ రాష్ట్రంలో వారికి వంద స్థానాల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్నదే బిఎస్పీ ఏకైక లక్ష్యమని సోము రాంబాబు ఉద్ఘాటించారు. ఈ మేరకు జిల్లాలోని బహుజనులంతా ఈనెల 15న విజయవాడలో జరిగే బహుజన భేరికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ అర్జి శివ ప్రసాద్, రాజాం ని.వ.ఇంచార్జ్ బొత్స బుద్ధుడు, అధ్యక్షుడు దేవార్ల రాయప్పడు, విజయనగరం ని.వ. ఇంచార్జ్ అర్జి షైదర్బాబు, నెల్లిమర్ల ని.వ. అధ్యక్షుడు ఎరుకొండ వెంకటరావు, పార్టీ కార్యవర్గ సభ్యుడు అశోక్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

5వ సచివాలయ నూతన భవనం ను ప్రారంభించిన మంత్రి బొత్స

విశాలాంధ్ర-చీపురుపల్లి: పట్టణంలో 5వ సచివాలయ నూతన భవనం ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ(సత్తిబాబు) విజయ నగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) ఆదివారం చీపురుపల్లి పట్టణంలో 5వ గ్రామ సచివాలయ నూతన భవనం ను ప్రారంభించిన మంత్రి బొత్స సత్యనారాయణ (సత్తిబాబు) విజయ నగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) విజయ నగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ ఎంపీపీ ఇప్పిలి వెంకట నర్సమ్మ జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సర్పంచ్ మంగళగిరి సుధారాణి చీపురుపల్లి మండల పార్టీ నాయ కులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు,ఎంపీడీఓ,తహశీల్దార్, అధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోటీ చేసే అభ్యర్థుల వినతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక పైడితల్లి అమ్మవారి దేవాల యం దగ్గరలో ఉన్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటి వద్దకు వెళ్లి యాదవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోటీ చేసే అభ్యర్థుల వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ రెండు నెలలుగా యాదవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయనగరం అసెంబ్లీ సీటుని అన్ని రాజకీయ పార్టీలు యాదవులకే కేటాయించాలని ఉద్యమిస్తున్న విధంగా విజయనగరం అసెంబ్లీ సీటును,అలాగే ఒక ఎమ్మెల్సీ సీటును స్థానిక సంస్థ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన సీట్లను కేటాయించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పోటీ చేయదానికి వినతి ఇచ్చిన బి.కాంతారావు యాదవ్, ముద్దాడ మధు యాదవ్ మాట్లాడుతూ ఈ జిల్లాలో మూడు లక్షల మంది పైగా యాదవ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి యాదవ సామాజిక వర్గాన్ని ముందుకు ఎదిగే విధంగా ప్రోత్సాహం ఇవ్వన్నారు. కానీ జిల్లాలో ఇప్పటివరకు ఒక ఎమ్మెల్యే గాని,ఒక ఎమ్మెల్సీ స్థానం గాని ఇవ్వలేదు కనీసం జిల్లా పరిషత్ లో కూడా స్థానం కల్పించలేదన్నారు. ఈ సారి మాకుస్థానం కల్పించినట్లయితే ఉమ్మడి విజయ నగరం జిల్లాలో ఉండే 11 నియోజకవర్గాలు ఓటు బ్యాంకు ను వైఎస్ఆర్సిపీ పార్టీకి వేసే పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పదాల గణేష్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 12న టిడిపి జిల్లా పార్టీ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం అలాగే ఈ నెల 15న శుక్రవారం సామాజిక చైతన్య ర్యాలీ నిర్వహిస్తామని మమ్ములని పరిగణించి పార్టీలకు బుద్ధిచెప్పే విధంగా కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సర్పంచ్ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ముత్యాలనాయుడు, సర్పంచులు మెంబర్లు యాదవ్ జిల్లా యువజన అధ్యక్షుడు శిరీష్ యాదవ్, కిషోర్ యాదవ్, నమ్మి ప్రసాద్ యాదవ్, యాదవ్ విద్యార్థి నాయకుడు భరత్ యాదవ్, యాదవ కుటుంబీకులు పాల్గొన్నారు.

ఎన్నారై లు వద్దు -స్థానికులే ముద్దు...

- ఎస్ కోట. నియోజకవర్గ ఓటర్ల మాట
- ఎన్నికల బరిలోపై మొగ్గుచూపుతున్న ఎన్నారైలు
- స్థానికులకే అవకాశం ఇవ్వాలంటున్న ఓటర్లు

తప్పటడుగు వేస్తే టిడిపి ఓటమి తప్పదు అంటున్న పరిశీలకులు

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో విజయనగరం జిల్లాలోని శృంగవరపుకోట నియోజకవర్గానికి క్రేజ్ పెరుగుతుంది. ఉమ్మడి విజయనగరం జిల్లాలోనే తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలిచింది.గత 60 ఏళ్లుగా చూసుకుంటే ఈ నియోజకవర్గానికి ఘనచరిత్ర ఉందని చెప్పక తప్పదు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి అప్పట్లో శృంగవరపుకోట నియోజకవర్గం నుంచి ఎన్నికైనా ఎన్నికైనా వివిధపదవుల ప్రకారం పంతులు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన చరిత్ర శృంగవరపుకోటకు ఉంది. ఇది ఇలా ఉంటే రాష్ట్రంలో దివంగత నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి ఈ నియోజకవర్గ ఓటర్లు ఆ పార్టీకి పట్టం కడుతూనే ఉన్నారు.దీనివలన శృంగవరపుకోట నియోజకవర్గం నాటి నుండి నేటి వరకు దేశం పార్టీకి కంచుకోటగా మారుతూ ఆ పార్టీ అభ్యర్థులకు పూర్తి మద్దతు ప్రకటిస్తూనే ఉన్నారు. ఇంతటి చరిత్ర గల ఈ నియోజకవర్గం ఒక దఫా కాంగ్రెస్ పార్టీ నుంచి దూరి సన్యాసి దొర, రెండవ దఫా అదే పార్టీ నుంచి కుంభ రవిబాబులు ఎమ్మెల్యేలుగా గెలుపొందగా కాగా మరో దఫా వైకాపా నుంచి కడుబండి శ్రీనివాసరావు గెలుపొందారు. ఈ మూడు దఫాలు తప్ప అన్ని శాసనసభ ఎన్నికలలో దేశం పార్టీ అభ్యర్థులకే నియోజకవర్గ ఓటర్లు పట్టం కట్టారని చెప్పక తప్పదు. ఇందులో ముఖ్యంగా ఉత్తరాపల్లి శృంగవరపుకోట నియోజకవర్గాల్లో అత్యధిక సార్లు లక్ష్మవరపుకోటకు చెందిన కోళ్ల అప్పలనాయుడు కుటుంబం ఎమ్మెల్యేలను దక్కించుకుంది.నాటి ఉత్తరాపల్లి నియోజకవర్గం నుండి కీర్తిశేషులు కోళ్ల అప్పలనాయుడు ఎమ్మెల్యేగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా 5 సార్లు పదవిని చేపట్టి ఉత్తరాపల్లి శృంగవరపుకోట నియోజకవర్గం ఎనలేని కృషి చేశారు.అనంతరం 2009 ఎన్నికలలో ఉత్తరాపల్లి నియోజకవర్గంను రద్దుపరిచి శృంగవరపుకోట నియోజకవర్గంలో కలపడంతో స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు కోడలు(మనురాలు) కోళ్ల లలిత కుమారి 2009, 2014లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఆనాటి తరైలో నియోజకవర్గంలోని గ్రామాలలో అభివృద్ధితో పాటు ప్రజల మన్ననలు పొందింది. అలాగే నియోజకవర్గంలోని కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సహాయం అందజేస్తూ వారి అభివృద్ధికి బాటలు వేశారు. కాగా 2019లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభంజనానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ కోరిక మేరకు ఒక్క అవకాశం నియోజకవర్గం ఓటర్లు ఇవ్వడంతో అతి తక్కువ మెజారిటీతో ఓటమిచెందారు. అయినప్పటికీ పట్టు వీడని విక్రమార్కుని లా రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిత్యం ప్రజల తరఫున పోరాడుతూ ప్రజల్లోనే ఉంటూ అన్ని గ్రామాల్లో ప్రజలు పేరుపేరునా పిలిచే సంబంధం బాంధవ్యాలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానంతో పాటు గుర్తింపు తెచ్చుకున్నారు. ఇదిలా ఉండగా ఈ నియోజకవర్గంలో నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎన్ఆర్ఐ కావడంతో సమస్యలపై పట్టు లేకపోవడం, స్థానిక నాయకులతో ప్రజలతో సత్సంబంధాలు నడపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక నాయకులు కాకపోవడంతో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆ పార్టీ నాయకుల్లోనే గ్రూపు రాజకీయాలు మొదలై నియోజకవర్గ అభివృద్ధికి అవరోధంగా మారి స్థానికులే ముద్దు ఎన్నారైలు వద్దు అన్న నానుడి నియోజకవర్గం ప్రజలలో బాగా ప్రచారం జరుగుతుంది. కాగా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా ఇదే దారిలో నడిస్తే సైకిల్ కు బ్రేకులు వేసుకున్నట్లే అవుతుందని నియోజకవర్గంలో ప్రజల గుసగుసలాడుతున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నారై గా వచ్చిన గొంప కృష్ణ కూడా తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ కై మమ్మర ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీని నమ్ముకొని నియోజకవర్గ ప్రజల మన్ననలు చూరగొన్న కోళ్ల కుటుంబానికి సీనియారిటీ పట్టం కట్టేందుకు నియోజకవర్గ ప్రజలు చూస్తున్నారని, అలా కాదని సీనియారిటీ ఉన్న నాయకులను పక్కన పెడితే శృంగవరపు కోటలో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలు తప్పదని నియోజకవర్గ ప్రజలు జోస్యం చెబుతున్నారు. ఏదిఏమైనా తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే మరి.

సీఎం జగన్ తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

మండల పార్టీ అధ్యక్షులు జగ్గుబాబు



విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గుబాబు అన్నారు. మండలంలోని బల్లంకి బానాది దబ్బిరాజుపేట గ్రామాలలో ఆదివారం మేము సిద్ధం మా బూతు సిద్ధం అనే కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు గృహసారధులు బూతు కన్వీనర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే సాధ్యమని అలాగే వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరువ చేశారని అలాంటి ముఖ్యమంత్రిని మరల గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. అలాగే రాష్ట్రంలో ప్రతిపక్షాలు జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే సత్తా లేకే పొత్తులకు పాకులాడుతున్నారని, పొత్తులతోనే ఎన్నికలలో ప్రజలను మాయమాటలు చెప్పి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ బోజంకి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ద్వారపూడి గంగు నాయుడు, చామలాపల్లి సర్పంచ్ కోల సతీష్, పార్టీ నాయకులు సేనాపతి ఈశ్వరరావు, దందుపాటి సత్తిబాబు, చామలాపల్లి గంగాధర్, ఏడువాక దేముడు,రమణ ఆయా గ్రామాల పార్టీ నాయకులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో పూరిగుడిసె దగ్ధం

విశాలాంధ్ర-గంట్యాడ: మండలం లోని బుడతనాపల్లి గ్రామం బీసీ కాలనీలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పెంట బోను అర్జునకు చెందిన పూరి గుడిసెతో పాటు సుమారు 80000 రూపాయలు విలువచేసే వస్తు సామాగ్రులు కాలిపోయి బూడిదయ్యాయి ఎలాంటి ప్రాణహాని జరగలేదు బు దనపాడు గ్రామ రెవెన్యూ అధికారి లావణ్య వెంటనే సంఘటనా స్థలాన్ని సంద ర్శించి ప్రాథమిక నివేదికను అందజేశారని తాసిల్దార్ తెలియజేశారు.

పట్టణ సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బొబ్బిలిలో ఎన్నికల కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ ఆదేశాలతో మార్చి 10న బొబ్బిలి మున్సిపాలిటీలో గల గొల్లపల్లి గ్రామం అలాగే పట్టణంలోని దిబ్బ వీధి మాయిల సిరిపురపు వీధిలో పట్టణ సిఐ సిఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, కేంద్ర పోలీసు బలగాలు , సివిల్ పోలీసుల సమక్షంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు.

రోడ్డు ప్రమాదంలో మైనర్ బాలుడు మృతి

మృతిచెందిన దేవరాకేష్

దేవరాకేష్ (ఫైల్‌ఫోటో)

విశాలాంధ్ర-జామి: మండలం లోని కుమరాం గ్రామ పరిధిలో కెజివిబి స్కూల్ ఎదురుగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మైనర్ బాలుడు మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు మేరకు కుమరాం గ్రామానికి చెందిన దేవ సన్యాసిరావు, రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు దేవ రాకేష్(14) కుమరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్నాడు. ఆదివారం కుమరాం గ్రామంలో తన చిన్నాన్న కుమార్తె(చెల్లెలు) శుభకార్యం నిమిత్తం అందరితో ఆనందంగా గడిపాడు. సాయంత్రం సమయంలో స్కూటీని తీసి విజయనగరం రహదారిపైకు వెళ్లాడు. కెజివిబిస్కూల్ ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఎదురుగా కుక్క అడ్డం రావడంతో సడన్‌బ్రేక్‌ను వేసాడు. వెంటనే బైక్ అదుపు తప్పి కిందకు పడిపోయాడు. ఈప్రమాదంలో రాకేష్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు. సంఘటనా సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు, స్థానికులు అక్కడకు వచ్చారు. కానీ అప్పటికే రాకేష్ మరణించి ఉండడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. శుభకార్యం జరిగిన రోజే ఈ కుటుంబంలో ఊహించని విషాదం జరగడంతో అందరూ ఆవేదన చెందారు. ఎస్ఐ వీరబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎరుకుల వాడలో మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభం



విశాలాంధ్ర-రామభద్రపురం : ప్రజలు దాహార్తిని తీర్చడానికే మినీ వాటర్ ట్యాంకు లను ప్రభుత్వం నిర్మాణాలు చేపడుతుందని స్థానిక శాసనసభ్యులు ఎస్.వెంకట చిన్నప్ప నాయుడు అన్నారు. ఆదివారం మిర్తివలస జంక్షన్ వద్ద ఉన్న కొట్టక్కి మధుర పంచాయతీకి చెందిన ఎరుకలవాడలో 5 లక్షల రూపాయల తో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. వైఖరి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. ప్రజల కష్టసుఖాలు తీర్చడానికి జగనన్న ప్రభుత్వం ఉంటున్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అప్పలనాయుడు, జడ్పీటీసీ ఎ.సరస్వతి వైసిపి నాయకులు నిర్మల, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నాయుడు మండల వైసీపీ యువత అధ్యక్షులు ఏకనాథ్ వలుపురువైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పథకాలను అమలు చేస్తున్నాం.. ఆశీర్వదించండి

సచివాలయాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి









విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా నవరత్నాల పథకాలను అమలు చేస్తున్నామని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. ఎస్.కోట మండలంలోని తెంతి, గోపాలపల్లి గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, కొత్తూరు గ్రామ ఆర్బీకేను ఎమ్మెల్యే కడుబండి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో సచివాలయాలు, ఆర్బీకేలు, వెల్నెస్ సెంటర్లు నిర్మించి ప్రజలు మండల, జిల్లా కేంద్రాలకు వెళ్ళే పనిలేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మహిళలు, రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా అమ్మఒడి, విద్యా, వసతిదీవెన, చేయూత, రైతు భరోసా వంటి పథకాల నగదును ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలియజేసారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు కట్టుబడి పని చేస్తున్న సీఎం భారతదేశంలో జగనన్న మాత్రమే అని పేర్కొన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా కులం, మతం, పార్టీతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వం అన్నారు.

సీఎం జగనన్న, నాపై అవినీతి విమర్శలు చేసే బ్యాచ్ తిరుగుతుంది జాగ్రత్త..

వైఎస్సార్సీపీలో పెద్ద పదవులు పొంది తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు మీ వద్దకు త్వరలోనే వచ్చి సీఎం జగనన్న, నేను అవినీతి చేసారంటూ ఆరోపణలు చేస్తారని, మీరంతా అటువంటి వారిని గ్రామాల్లో నిలదీయాలని ఎమ్మెల్యే కడుబండి పిలుపునిచ్చారు. ఇక వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాకుంటే ఇంటికొచ్చే పెన్షన్లు, పథకాలు నిలిపివేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక సంక్షేమ పథకాలు అందుకుంటున్న మహిళలంతా మా పార్టీ స్టార్ కేంపెయినర్లుగా ప్రచారం చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మేలు జరిగిందా? లేదా? అని ప్రజలను ప్రశ్నించారు. అందరూ ప్రతి ఇంటికి మంచి జరిగిందని జై జగన్ నినాదాలు చేశారు. ఇక టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు మహిళలను మోసం చేసి అప్పు తీర్చేస్తానని, డ్వాక్రా రుణాలు మాఫీ అని మోసపు మాటలు కొండరు మహిళలు టీడీపీకి ఓటు వేసేసారని, ఈసారి మరలా మోసాలతో టీడీపీ నేతలు వస్తారని, అటువంటి వారికి బుద్ధి చెప్పాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో తలారి సర్పంచ్ రండి అరుంధతి, ఎంపీటీసీ ఎం.దుర్గాప్రసాద్, గ్రామపెద్దలు అనంత్, గోగాడ రమణ, పార్టీ ఫ్లోక్ %ం% కల్లురల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకట రమణ, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, మసి గ్రామ సర్పంచ్ బంగారు నాయుడు, గోపాలపల్లి ఎంపీటీసీ గుమ్మడి సన్యాసప్పుడు, మామిడిపల్లి సర్పంచ్ రమణ, జెసిఎస్ మండల ఇంచార్జి వాకాడ సతీష్, అలుగుబిల్లి నరేష్, కాసి వెంకటరమణ, కాశీ, మోపాడ కోటి, కొత్తూరు సర్పంచ్ చిట్టిపాలి లక్ష్మీ, సత్యం, ఉప సర్పంచ్ ఉల్లి శంకర్, వెంకటరమణపేట ఎంపీటీసీ రామచంద్ర, ఆనాల పోలాకృష్ణ, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, ఏవో కె.దెరంధ్ర, సచివాలయాల, ఆర్బీకేల ఉద్యోగులు పాల్గొన్నారు.

విజయవంతంగా మన్యం బంద్

విశాలాంధ్ర-సీతంపేట: రాష్ట్ర మన్యం బంద్ లో భాగంగా మండల కేంద్రంలో వాణిజ్య సముదాయాలు వాహనాలు స్వచ్ఛందంగా నిలుపుదల చేసి మన్యం బందును విజయవంతం చేయడం జరిగిందని గిరిజన సంఘం నాయకులు తెలిపారు. ఈ బంద్ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా సంఘాలు, గిరిజన సంఘాలు, పాల్గొని బంద్ జయప్రదం చేశారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని, ఏజెన్సీలో 100% గిరిజనులతో ఉద్యోగాలు భర్తీ చేయాలని, మన్యంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా గిరిజన నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయాలని, అటవీ ఉత్పత్తులు

మద్దతు ధరకు జిసిసి కొనుగోలు చేయాలని, 1500 గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసిగిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణరావు, మండలఅధ్యక్ష కార్యదర్శులు జె శ్రీరాములు, బి సాయి, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ సురేష్, మాతృభాష విద్యావాలంటీర్లు రాష్ట్ర కార్యదర్శి ఎస్ దొంబు, జిల్లా అధ్య క్షులు ఎస్ ఆనందరావు, యుటిఎఫ్ గౌరవఅధ్యక్షులు ఆరిక భాస్కర్ రావు పాలక కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మంచి జరగాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలి

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర -చీపురుపల్లి: ప్రజలకు మరింత మంచి జరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ పిలుపునిచ్చారు.

చీపురుపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ఆదివారం శ్రీకారం చుట్టారు. కర్లాం నుంచి నిమ్మలవలసకు రూ.2.25 కోట్లతో ప్రతిపాదించిన రహదారి నిర్మాణానికి కర్లాం వద్ద, జి.ములగాం నుంచి కోనూరుకు రూ .7 కోట్లతో ప్రతిపాదించిన రహదారి నిర్మాణానికి ములగాం వద్ద ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే చీపురుపల్లిలో నిర్మించిన సచివాలయం-5 ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి బొత్స మాట్లాడుతూ, సంక్షేమానికి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కొత్త నిర్వచనం చెప్పారని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఇంత గొప్పగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ముఖ్య మంత్రిని ఇంతవరకు చూడలేదని కితాబు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిను దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా కొనియాడారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తాము ప్రజాధనాన్ని ప్రజలకు పంచితే, గత ప్రభుత్వంలో మాత్రం దోచుకుతిన్నారని విమర్శించారు. అవినీతి రహితంగా, పూర్తి పారదర్శకంగా సంక్షేమ పథకాలను అర్హులందరికి అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్నా, ప్రజలకు మరింత మేలు జరగాలన్నా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉండాల్సిన అవసరం

ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి మధ్య తేడా చూడాలని, అభివృద్ధిని తాము ఒక బాధ్యతగా భావిస్తామని మంత్రి పేర్కొన్నారు. మీ ఇంటికి మంచి జరిగి ఉంటే జగన్మోహన్ రెడ్డికి మరొక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అంత ధైర్యంగా ప్రజలను అడగగలిగే నాయకుడు ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. సచివాలయాలు దేవాలయాలు లాంటివి అని, ఎవరికి ఏ కష్టం వచ్చినా ఏ అవసరం తీరాలన్నా అక్కడకే వెళ్లాలని, ఆ విధంగా ఈ వ్యవస్థను ముఖ్యమంత్రి తీర్చిదిద్దారని అన్నారు. ప్రతి గ్రామంలో సుమారు 40 మంది ప్రభుత్వ సిబ్బందిని అందుబాటులో ఉంచి ప్రజలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా పేదలు, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచామని, వారి అభివృద్ధికి విశేషంగా కృషి చేశామని మంత్రి అన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాలను వివరించారు. విద్య వైద్య రంగాల్లో ఎన్నో సంస్కరణలను అమలు చేసి, వాటిని ప్రజలకు మరింత చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని చెప్పారు. నవరత్నాలు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఒక కర్లాం గ్రామంలోనే సుమారు రూ.25.5 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు, దాదాపు నాలుగు కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. అలాగే జి.ములగాం గ్రామంలో సుమారు రూ. 16 కోట్లతో సంక్షేమ పథకాలను, నాలుగు కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. ఒకప్పుడు పింఛన్ కోసం లబ్దిదారులు రోజుల తరబడి

ఎదురు చూపులు, గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వచ్చేదని అన్నారు. ప్రస్తుతం వాలంటీర్లు ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటి వద్దకే పెన్షన్ తెచ్చి ఇస్తున్నారని చెప్పారు. ఏ ప్రభుత్వ సేవ కావాలన్నా గ్రామంలోనే అందుతుందని, సచివాలయ వ్యవస్థ ద్వారా ఇవి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. రైతుకు విత్తనాలు ఎరువులు గ్రామంలోనే అందుతున్నాయని, ధాన్యం కొనుగోలు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామం వద్దనే జరుగుతోందని వివరించారు. గతంలో ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు చేయలేకపోయారని ప్రతిపక్ష నాయకులను నిలదీయాలని బెల్లాన కోరారు. ఆయా గ్రామాలకు మంత్రి బొత్స సత్యనారాయణ పలు వరాలను ప్రకటించారు. పాటశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన మెనూ, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన టాబ్ ల ప్రయోజనాలను విద్యార్థుల చేతనే చెప్పించారు. చీపురుపల్లిలో లబ్దిదారులకు రిజిస్టర్డ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, కర్లాం సర్పంచ్ బి.భాగ్యలక్ష్మి, జి.ములగాం సర్పంచ్ కే.శ్రీనివాసరావు నాయుడు, పార్టీ నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాసరావు, మీసాల వరహాలనాయుడు, జనార్ధన్, అప్పారావు, శ్రీనివాసరావు, మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయనగరం జిల్లా ఎయిర్ ఫోర్స్ వెటరన్స్ అసోసియేషన్ మరియు ఆశ్రయ బ్లడ్ డోనర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కనపాక, యూత్ హాస్టల్ నందు స్వచ్ఛంద రక్త దాన శిబిరం మరియు మహిళలకు సత్కారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో ముఖ్య అతిథి శ్రీమతి విజయలక్ష్మి, విశిష్ట అతిథి శ్రీమతి ఆదిలక్ష్మి, శ్రీమతి నాగమణి రక్త దాతలను అభినందించారు. అనంతరం మహిళలకు సత్కరించారు. కార్యక్రమం లో నిరంతర రక్త దాత బొడ్డేపల్లి రామకృష్ణారావు 181 వ సారి, చైతన్య వర్మ 135 వ సారి,బాలాజీ రావు 55 వ సారి, స్కౌట్ సెక్రటరీ వాకా చిన్నం నాయుడు 17 వ సారి , పెద్ది మధు తదితరులు రక్త దానం చేశారు.అసోసియేషన్ సభ్యులు ఎం. సి. రెడ్డి, తాతా జోగా రావు, వై. రమణారావు, ఎం. రామకృష్ణ,స. న్. రాజు, మద్దిలవెంకట రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన అంబేద్కర్ గురుకుల ప్రవేశపరీక్షలు

విశాలాంధ్ర-సీతానగరం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్షలు జోగింపేట గురుకులంలో ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయంపూట ఐదో తరగతి ప్రవేశపరీక్ష జరగ్గా, రెండోపూట ఇంటర్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. గురుకులాల ఉమ్మడిజిల్లా సమన్వయకర్త పద్మజ కూడా సందర్శించి ప్రవేశ పరీక్షలను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తంచేశారు.ఇదిలా ఉండగా ఉదయంపూట జరిగిన ఐదోతరగతి ప్రవేశ పరీక్షకు 220మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో 23మంది గైర్హాజరుకాగా, 197మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తెలిపారు. రెండోపూట జరిగిన ఇంటర్ ప్రవేశ పరీక్షకు 134మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో 17మంది గైర్హాజరుకాగా,117మంది అభ్యర్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈపరీక్షలకు విద్యాశాఖ పరిశీలకులుగా పార్వతీపురం మండల విద్యాశాఖఅధికారి-1 సామలసింహాచలం,పార్వతీపురం ఎంఈఓ-2 కర్రి ప్రసాదరావు,సీతానగరం ఎంఈఓ-2 మువ్వల వెంకటరమణ, డిపార్టు మెంటల్ అధికారిగా ఆశీర్వాదంలు హాజరై పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

జిల్లాలో ఐదుకేంద్రాలలో ప్రశాంతంగా అంబేద్కర్ గురుకుల ప్రవేశపరీక్షలు : జిల్లా కో-ఆర్డినేటర్ పద్మజ

విశాలాంధ్ర-పార్వతీపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల ఉమ్మడిప్రవేశ పరీక్షలు పార్వతీపురం మన్యంజిల్లాలో ఐదు గురుకులాలకేంద్రాల్లో ఆదివారంనాడు ప్రశాంతంగా జరిగాయని జిల్లా గురుకులాల సమన్వయకర్త పద్మజ తెలిపారు. జిల్లాల్లోని పార్వతీపురం(జోగమ్మపేట) గురుకులంలో జరిగిన ప్రవేశపరీక్షలను ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ జిల్లాల్లోని భామిని,కొమరాడ, గరుగుబిల్లి, జోగమ్మపేట, సాలూరు సాంఘీక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో ఆదివారంనాడు ప్రవేశ పరీక్షలు జరిగినట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలు,మధ్యాహ్నం 2గంటల నుండి 4.30గంటల వరకు ఇంటర్ ప్రవేశ పరీక్షలు జరిగినట్లు ఆమె తెలిపారు.ఉదయంపూట జరిగిన ఐదోతరగతి ప్రవేశ పరీక్షకు జిల్లాల్లోని ఐదు కేంద్రాలలో 797మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో 293మంది గైర్హాజరుకాగా, 504మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని ఆమె తెలిపారు.ెండోపూట జరిగిన ఇంటర్ ప్రవేశ పరీక్షకు ఐదు కేంద్రాల ద్వారా 693మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో93మంది గైర్హాజరు కాగా, 600మంది అభ్యర్థులు హాజరయ్యారనిఆమె తెలిపారు.ఈపరీక్షలకు ఆయా కళా శాలల ప్రిన్సిపాళ్ళు చీఫ్ సూపరింటెండెంతులుగా,పరిశీలకులుగా మండల విద్యాశాఖ అధికారులు,డిపార్టు మెంటల్ అధికారులుగా గురుకులాల సీనియర్ అధ్యాపకులను నియామకం చేయగా వారుపరిశీలనలోపరీక్షలు జరిగినట్లు తెలిపారు. ఆమెతోపాటు ఎంఈఓలు సింహాచలం,ప్రసాదరావు, వెంకటరమణ, ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తెలిపారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ నాయుడు ఆధ్వర్యంలో 40 మంది రిజర్వ్ పోలీస్ ప్రొటెక్షన్ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఫ్లాగ్ మార్చ్ పోలీస్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

13 న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-జామి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్,డిగ్రీ,బి.టెక్,పోస్ట్ గ్రాడ్యుయేట్,డిప్లొమా,ఐ.టి.ఐ కోర్సులలో ఉత్తీర్ణత సాధించి వయస్సు 18 నుండి 35 ఏళ్ల మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతి, యువకులకు ఈ నెల 13 న బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నారు. ఉదయం 9 గంటలు నుండి భీమసింగి శ్రీ బాలాజి జూనియర్ & డిగ్రీ కాలేజీ నందు జాబుమేళా నిర్వహించడం జరుగుతుంది.ఈ జాబు మేళాకు 20 బహుళ జాతి కంపెనీలు హాజరయ్యి అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు తమ వివరములను skilluniverse.apssdc.in వెబ్ సైట్ నందు తప్పని సరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమ్,ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జెరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు మెగా జాబు మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావలసినదిగా ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి .నీలం గోవింద రావు గారు కోరడమైనది. మరిన్ని వివరములకు నెంబర్ 7989826953, 7995691295 లేదా టోల్ ఫ్రీ 9988853335 నందు సంప్రదించగలరు.

పోలీసుల ఆధ్వర్యంలో కార్డింగ్ సెర్చ్

విశాలాంధ్ర -సీతంపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సీతంపేట మండల కేంద్రంలో పాలకొండ

సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ నాయుడు ఆధ్వర్యంలో సెంట్రల్ పోలీసులు సీతంపేట సంత మార్కెట్ నుండి ధోనిభాయ్ జంక్షన్ వరకు కార్డింగ్ చర్చ్ లో భాగంగా మార్చ్ ఫాస్ట్ మార్చ్ ఫాస్ట్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. మన్యం ప్రాంతంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్డింగ్ చర్చ్ చేయడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ నాయుడు తెలిపారు.

కొప్పరవలస లో పలువురు వృద్ధులకు అన్న ప్రసాదం అందజేత

విశాలాంధ్ర-వంగర: మండలంలో కొప్పరవలస గ్రామంలో సత్యసాయి ట్రస్టు వారు వృద్దులకు అన్న ప్రసాదాన్ని అందజేసే కార్యక్రమాన్నిఏర్పాచేశారు. కొప్పరవలస ఈ ట్రస్టు వారు ప్రతీ రోజు సత్య సాయి నిత్య అన్నప్రసాదం జరుగుపుతున్నారు. నిత్య అన్నప్రసాదం కొప్పరవలస, కె. సిహెచ్ పల్లి కాలనీ, బంగారవలస, గ్రామల్లో వున్నా నిరాశ్రాయులు కు కారేజ్ ద్వారా ప్రతిదినం అందిస్తున్నారు. శనివారం నాడు బంగారువలస వృద్దులు కు వంగర ఎస్.ఐ జనార్ధన రావు చేతులు మీదగా అందించారు.

వేపాడ గురుకులంలో ప్రవేశ పరీక్ష ప్రశాంతం

ప్రిన్సిపల్ టిఎం ఫ్లోరెన్స్

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బక్కునాయుడుపేట గురుకుల పాఠశాల లో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ప్రిన్సిపల్ టీ ఎం ఫ్లోరెన్స్ తెలిపారు.ఈ పరీక్షల నిర్వహణకు అబ్జర్వ్ గా కొప్పెర్ల గురకల పాటశాల పి జి టి,మాథ్స్ గా పనిచేస్తున్న ఎస్. మాధవరావు వచ్చారు. ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ కి హాజరైనా స్టూడెంట్స్ అందరికీ మంచి నీటి, టాయిలెట్ సదుపాయం కల్పించారు. ఉదయం 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 235 మందికి 205 మంది హాజరు కాగా 30 మంది గైహాజరయ్యారని అలాగే ఇంటర్మీడియేట్ ప్రవేశ పరీక్షకి 146 మందికి 122 మంది హాజరు అవ్వగా 24 మంది గైహాజరు అయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. రెండు పూటలా జరిగిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగిందనీ వేపాడ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్ తెలిపారు

ఆనందోబ్రహ్మ 25వ ప్రదర్శన విజయవంతం..

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం స్థానిక వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు యం.విజయ మోహన్ రావు, ఆలయ ధర్మకర్త గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యం లో ఆనందో బ్రహ్మ ఆధ్యాత్మికం పేరిట పలు కళా రూపాలను ప్రదర్శించారు. కార్యక్రమ ప్రయోక్త గా పి. నాగరాజు వ్యవహరించగా, కార్యక్రమ నిర్వహకులు చప్ప అప్పల నాయుడు, లు ఏబిసీ డాన్స్ అకాడెమీ గురువు జి.కరుణ కుమార్ సారథ్యంలో 30 మంది విద్యార్థినుల బృందం చేసిన పలు భక్తి గీతాలకు చేసిన కోలాటం నృత్యాలు, ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారుడు భాస్కర భట్ల శర్మ శిష్యులు చేసిన అదిగో అల్లదివో.. విన్న పాలు విన వలె కూచిపూడి నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఆనందోబ్రహ్మ సూపర్ సింగర్స్ అకాడెమీ సభ్యులు మాధవ రావు రామ కృష్ణ, ఎస్. రాంబాబు, తాడుతూరు వెంకటరమణ, కే. సునీత అన్నమయ్య భక్తి గీతాలు ఆలపించారు. సిహెచ్. ఉషారాణి, బి. లక్ష్మి అంతర్యామి ప్రవచనాలు అందించారు. సందర్భంగా అధ్యక్షుడు యం.విజయ మోహన్ రావు మాట్లాడుతూ 25 నెలలుగా తమ ఆనందోబ్రహ్మ సంస్థ ద్వారా వందలాది కళా కారులచే పలు కళారూపాల్ని ప్రదర్శిస్తున్నామని ముఖ్యంగా బాల బాలికలకు వారిలోని కళానైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు వేదిక అవకా శాలు కల్పిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వనమిత్ర కృష్ణదాస్, ఎస్.క్రిష్ణ, ఎ.వి.రమణ, అకాడెమీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఆలయ కమిటీ సభ్యులు, హాజరయ్యారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు

ఎస్.కోట టిక్కెట్ జనసేనకు కేటాయించాలి

ఆత్మీయ సమావేశంలో జనసేన నేత వబ్బిన..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ఏర్పాటు చేసుకుందని, పొత్తులు చేయడంలో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారని.. వారి కృషి అభినందనీయమని జనసేన నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు అన్నారు. ఎస్.కోట ఆర్కే ఫంక్షన్ హాల్లో జనసేన నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వబ్బిన మాట్లాడుతూ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో జనసేన పార్లమెంట్ అభ్యర్థికి గాజు గ్లాసుకి 16,680 ఓట్లు పడ్డాయని, విజయనగరం జిల్లాలో అన్ని నియోజకవర్గాల జనసేన ఓట్లకన్న ఎక్కువ బలమున్న నియోజకవర్గంగా నిరుపితమయిందన్నరు. ప్రస్తుతం జనసేన బలం ఎస్.కోట నియోజకవర్గంలో 35000 వేలుకు పెరిగిందన్నారు. ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ జనసేనకు కేటాయించాలని మాపార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్టు చెప్పారు. ఇక కూటమిలో ఏ పార్టీకి టికెట్ కేటాయించినా కూటమి అభ్యర్థి గెలుపు కోసం జనసైనికులందరము సమిష్టిగా కష్టపడి పనిచేస్తామని తిర్మానించుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల జనసెన నాయకులు కొట్యాడ లోకాభి రామకోటి, సుంకర అప్పారావు, గొరపల్లి రవికుమార్, జామీ వర్మ రాజు, రామెళ్ల శివాజీ, అలమండ రాంబాబు, జొన్నపల్లి సత్తిబాబు, దేగల ఈశ్వరరావు తదిటారులు మాట్లాడారు.

కామ్రేడ్ ఏపీటీఎఫ్ మాజీ నాయకులు రాములు మృతి కి నివాళులర్పించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ

విశాలాంధ్ర-బొబ్బిలి: విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు , విజేత పాఠశాల వ్యవస్థాపకులు స్వర్గీయ కామ్రేడ్ దోకల రాములు భౌతిక కాయాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి రఘువర్మ, రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీని వసరావు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షులు జోగినాయుడు సందర్శించి రాములు మాష్టారుకు ఘన నివాళులర్పించారు. రాములు మాస్టారు అమర్ రహే, జోహార్ రాములు అంటూ నినాదాలు చేస్తూ ఏపీటీఎఫ్ జండాను రాములు భౌతిక కాయం పై కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. కామ్రేడ్ రాములు మాస్టారు మరణించేవరకు ఫెడరేషన్ లో కీయాశీలక పాత్ర పోషించారని ఏపీటీఎఫ్ మంచి నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందని ,ఆయన లేని లోటు తీర్చలేనిదని ఎమ్మెల్సీ రఘువర్మ సంతాపాన్ని తెలియచేసారు.వారితో పాటు ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు నాగేశ్వర రావు, చంద్రి నాయుడు, శ్రీ రాములు, పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఖండించండి!

విశాలాంధ్ర-కురుపాం: గిరిజన హక్కుల ను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు మొండి వైఖరి ఆదివాసీ లంతా ముక్తకంఠంతో ఖండించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండంగి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం గిరిజన సంఘం రాష్ట్ర బంద్ సందర్భంగా కురుపాం మండలం, మూలిగూడ కూడలి వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పువ్వల తిరుపతి రావు, మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివాసీల కోసం ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ,జీవో నెంబరు 3చట్టబద్ధత కల్పించి ఆర్డినెన్స్ తీసుకురావాలని,ఆదివాసి ప్రాంతాల్లో 100% ఉద్యోగాలుమా ఆదివాసులకే ఇవ్వాలని, నాన్ షెడ్యూలు ఏరియా లో గల 1500 ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ చేర్చాలని, ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ ఇవ్వాలని, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ కై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డినెన్స్ జారీ చేయాలని అన్నారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండంగి శ్రీను మాట్లాడుతూ జిఓ నెం 3ద్వారా నూటికి నూరు శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేసేవారని, జిఓ నెం 3ను రద్దు చేసి మూడేళ్లు అయ్యిందని, కనీసం పునరుద్దరణ కు పాలకుల చిత్త శుద్ధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు జి. వెంకటరమణ, మండల నాయకులుపువ్వల రమేష్, మండంగి వెంకట్రావు, తాడంగి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పైడితల్లి అమ్మవారి సంబరాలు

విశాలాంధ్ర-వంగర : మండలంలో మద్దువలస గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి. సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పైడితల్లిఅమ్మవారి సంబరాలులో పరిసర గ్రామాలు నుండి భక్తులు అదిక సంఖ్యలోపాల్గొన్నారు. పైడితల్లి అమ్మవారి ని కొలుచుకుంటే భక్తులకు సుఖసంతోషాలు కలిగి ఆయురా రోగ్యాలు కలుగుతాయని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఈ పైడితల్లి అమ్మవారు సంబరాల భాగంగా. ఆదివారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సుమారుగా 1500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వెలమలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

విశాలాంధ్ర -విజయనగరం రూరల్: వెలమలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు డిమాండ్ చేశారు. స్థానిక ప్రదీప్ నగర్ లోగల సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల పైబడి అత్యధిక జనాభా కలిగిన వెలమ సామాజిక వర్గానికి దశాబ్దాలుగా అన్యాయం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో వెలమ సామాజిక వర్గానికి రాష్ట్రంలో 5 పార్లమెంటు, 25 అసెంబ్లీ స్థానాల వంతున అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో ఉత్తర అసెంబ్లీ స్థానాన్ని దక్షిణ అసెంబ్లీ స్థానాన్ని అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి అసెంబ్లీ ,చోడవరం అసెంబ్లీ ,పెందుర్తి అసెంబ్లీ స్థానాన్ని , విజయనగరం జిల్లాలో విజయనగరం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను వెలమలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ సామాజిక వర్గానికి విశాఖలో రెండు ఎకరాల స్థలం కేటాయించాలని , వెలమ సామాజిక వర్గాన్ని బి సి డి నుంచి బీసీ ఏ జాబితాలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం నాయకులు పెదిరెడ్ల సత్యం, వరుదు రాజ్ కుమార్,కొరుపల్లి పరశు నాయుడు, రెడ్డి ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని సదుపాయాలతో లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అన్ని సదుపాయాలతో లబ్దిదారులకు టిడ్కో ఇల్లు అందివ్వడం ప్రభుత్వ దార్శినికతకు నిదర్శనమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఆదివారం సోనియానగర్ లో 672 మంది లబ్దిదా రులకు పత్రాలను,ఇంటి తాళాలను అందజేశారు. అంతకుముందు మరుగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలోపే టిడ్కో ఇల్లు లబ్దిదారులకు అందివ్వడానికి ఎంతగానో కృషి చేసామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గోడలు కట్టి అసంపూర్తిగా ఇళ్ళ నిర్మాణాలను వదిలిపెట్టారని అన్నారు.తాము అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క లబ్దిదారుడి పేరు తొలగించలేదని అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి నిర్మాణాలను పూర్తి చేసి పూర్తి హక్కులతో అందిస్తున్నామని అన్నారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఇళ్లను అందించామని చెప్పారు. జగనన్న కాలనీ ఓ టౌన్ షిప్ మాదిరిగా రూపొంద బోతుందని అన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నగరంలో గత నాలుగు వేసవి కాలాలలో తాగునీటికీ ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. 16 వాటర్ ట్యాంకులు నిర్మించి నీటి కష్టాలను తొలగించామని చెప్పారు. ఓట్ల కోసమే ప్రజల వద్దకు వెళ్లడం కాకుండా,

ప్రజల సమస్యలను పరిష్క రించడానికి కూడా నిత్యం ప్రజల చెంతనే ఉంటున్నామని గుర్తు చేశారు. తమ హయాంలో ప్రధాన జంక్షన్లు, రహదారులు, పార్కులు, కాలువలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలోనే తొలి మహిళా పార్కును నిర్మించామన్నారు. సామాన్యుడు శాసనసభ్యుడు అయితే అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో నిరూపణ చేసామన్నారు. మరోసారి అవకాశం ఇస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించదానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్,వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు,సహాయ కమిషనర్ తిరుమలరావు, హౌసింగ్ కమిటీ సభ్యులు మారోజు శ్రీనివాసరావు, గాదం మురళి, కార్పొరేటర్లు అల్లు చాణిక్య, కనకల నాగవల్లి, పట్టా ఆదిలక్ష్మి, ఇసరపు రేవతి దేవి, మీసాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కొండకరకంలో సీతం ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరం రెండవరోజు

విశాలాంధ్ర -విజయం నగరం రూరల్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రత్యేక శిబిరం కొండ కరకం గ్రామంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండవరోజు కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్.ఎస్.ఎస్ పై అవగాహన పెంచేందుకు క్విజ్ నిర్వహించారు. గెలుపొందిన వారికి ముఖ్యఅతిథి చే బహుమతులు అందిం చారు. ముఖ్య అతిథిలుగా సర్పంచ్ రాంబాబు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు లక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూ షణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ను అభినందించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, ఎన్.ఎస్.ఎస్.

ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేద్దాం...

జనసేన సమన్వయ సమావేశం లో నాయకులు

విశాలాంధ్ర-కురుపాం: తెలుగు దేశం పార్టీ,జనసేన ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి అఖండ విజయం సాధించేందుకు సమన్వయం తో పనిచేద్దామని జనసేన సమావేశంలో నాయకులు తీర్మానం చేశారు. ఆదివారం జనసేన పార్టీ సమన్వయ కర్త కద్రక మల్లేశ్వరరావు పిలుపు కురుపాం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నేరేడబల్లి.వంశీ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం, రానున్న రోజుల్లో ఉమ్మడి అభర్ధిని ప్రజలలోకి తీసుకొని వెళ్లే విధానం గూర్చి కృషి చేయాలని , గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శులు గార.గౌరీ శంకరరావు, పెంట. శంకరరావు జియ్యమ్మవలస మండల పార్టీ అధ్యక్షుడు వారణాశి.శివకుమార్, నియోజక వర్గం ఐటి కోఆర్డినేటర్ లచ్చిపతుల.రంజిత్ కుమార్, దుమ్మంగి పంచాయతీ సర్పంచ్ పాలక.క్రాంతి కుమార్, అయిదు మండలాల మండల నాయకులు వావిలపల్లి.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమాల అనకొండ బడ్డుకొండ : శ్రీనివాసరాజు కాకర్లపూడి

వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి శ్రీను రాజు రాజీనామా

విశాలాంధ్ర-భోగాపురం : నెల్లిమర్ల నియోజకవర్గంలో ఉన్న కొండలను స్థానిక ఎమ్మెల్యే అప్పలనాయుడు దోచుకుంటున్నాడని, అక్రమాల అనకొండలా బడ్డుకొండ తయారయ్యాడని కాకర్లపూడి శ్రీనివాసరాజు అన్నారు. భోగాపురంలో శ్రీనివాసరాజు ఇంటి వద్ద ఆయన మద్దత్తు దారులు సమక్షంలో ఆదివారం అయన వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగన్ వైసిపి పార్టీ ప్రారంభం నుంచి అయన వెంట నడచి ఉత్తరాంధ్ర నుండి ఆయనకు మొదటగా మద్దతు తెలిపానని అన్నారు, పాదయాత్ర ఆద్యంతం అయన వెంటే ఉన్నానని, ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతానికి కృషి చేసానని తెలిపారు. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ కోసం పనిచేసిన వారిని ప్రక్కన పెట్టి తరువాత వచ్చిన వారిని అందలమెక్కించారని అన్నారు. పార్టీకి నేను సేవ చేసానే తప్ప పార్టీ నుంచి కించిత్ లబ్ది కూడా పొందలేదని అన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ గెలుపునకు కృషి చేశామన్నారు. కానీ గెలిచినా తర్వాత ఎమ్మెల్యే బడ్డుకొండ పార్టీలోకార్యకర్తలను,మాలాంటి నాయకులను దుర్భషలాడటం , అవమా నించడం చేసి పార్టీని సంక నాకించారని ఎద్దేవాచేశారు. అలాగే బడుకొండ నియోజకవర్గంలో ఉన్న కొండలను మింగి బడా అనకొండలా మరి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. చాలామంది వైసిపి

నాయకులు ఎమ్మెల్యే తీరుతో విసిగివెంది పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని రానున్న రోజుల్లో భారీగా వైసిపి నుంచి జనసేనలోకి చేరికలు ఉంటాయని అన్నారు. నియోజకవర్గంలో వైసిపి పార్టీ పూర్తిగా తుడుచుపెట్టుకు పోతుందని అభిప్రాయపడ్డారు.